## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**






శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 | పేజీలు: 8




# తల్లిదండ్రులూ.. బీ కేర్‌ఫుల్ !

- దారితప్పుతున్న యువత
- చదువు సాకుతో పట్టణానికి వచ్చి వ్యసనాల ఊబిలోకి..
- నిబంధనలకు విరుద్ధంగా గదులిస్తున్న లాడ్జీ నిర్వాహకులు
- పిల్లల స్నేహితులు, ఫోన్ వినియోగంపై నిఘా ఉంచాలని నిపుణుల హెచ్చరిక

తల్లిదండ్రులూ... మీ పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తున్నారా? పని ఒత్తిడిలో పడి వారిని నిర్లక్ష్యం చేస్తున్నారా? ఉన్నత చదువుల కోసం పట్టణాలకు పంపిస్తున్నామని మీరు సంబరపడుతుంటే.. కొందరు విద్యార్థులు మాత్రం దారి తప్పి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గజ్వేల్ పట్టణంలో మారుతున్న సామాజిక పరిస్థితులు భయాందోళన కలిగిస్తున్నాయి. చదువు కోసమని గ్రామాల నుంచి పట్టణానికి వస్తున్న యువతలో కొందరు క్లాసులకు డుమ్మా కొట్టి విచ్చలవిడి వ్యవహారాలకు పాల్పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్కులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో కాలక్షేపం చేస్తున్నారు. మరికొందరు గంజాయి, డ్రగ్స్ వంటి ప్రాణాంతక వ్యసనాలకు బానిసలవుతున్నారు. చేతిలో ఉన్న

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ శాఖలపై

# కలెక్టర్ సమీక్ష

- వసతి గృహాలు, గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి - కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మళ్ళీ మొదలైన అదనపు

# తరుగు లొల్లి

ప్రతి ఏటా రైతులకు తప్పని తరుగు తిప్పలు. అధికారులు పర్యవేక్షించి ఆదుకోవాలని రైతన్నలు వేడుకోలు.



### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

### భాగంగా సంక్షేమ శాఖలపై

# కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23. (ప్రజాజ్యోతి)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల కార్యాచరణ రూపొందించామని తెలిపారు.
మొదటి రోజు: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీలను మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.
రెండవ రోజు: వసతి గృహాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, ఆటల పోటీలు వంటి వివిధ రకములైన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో 5,009 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని కలెక్టర్ వెల్లడించారు.
మూడవ రోజు: వసతి గృహాలను ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి, కావలసిన మైనర్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. భవనాల లీకేజీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.
నాలుగవ రోజు: సంక్షేమ వారంలో జరగబోయే మిగతా కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, రోజువారీ నివేదికలను వెంట వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ హాస్టళ్లలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఇందులో ఎలాంటి అలసత్వం సహించబోమని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు.

# తల్లిదండ్రులూ.. బీ కేర్‌ఫుల్ !

మొబైల్ ఫోన్ వారిని తప్పుడు దారిలోకి నెడుతోంది. అనవసరమైన చాటింగ్‌లు, కాల్స్‌తో చిక్కుల్లో పడుతున్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలు టాప్ ర్యాంకులు సాధిస్తుంటే, అబ్బాయిలు వెనుకబడిపోవడం గమనార్హం.

నిబంధనలు గాలికి.. లాడ్జీల కక్కుర్తి!
పలు లాడ్జీలు నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. కేవలం డబ్బు కోసమే చూస్తూ మైనర్లు, మేజర్లన్న తేడా లేకుండా గదులను అద్దెకు ఇస్తున్నారు. ఎలాంటి గుర్తింపు కార్డులు అడగకుండా, రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయకుండా యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఓ మైనర్‌కు గది ఇచ్చిన కేసులో లాడ్జీ నిర్వాహకుడిపై కేసు నమోదు కావడం ఈ దుస్థితికి అద్దం పడుతోంది. ఒకవైపు కొందరు దారితప్పుతుంటే, మరికొందరు పట్టుదలతో చదువుతూ అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. ఒక కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థికి 470కి గానూ 468 మార్కులు, రెండో సంవత్సరం విద్యార్థినికి 1000కి 995 మార్కులు రావడం వారి క్రమశిక్షణకు నిదర్శనం. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిపుణుల సూచనలివే
పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే తల్లిదండ్రులు ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల మొబైల్ ఫోన్ వినియోగంపై నిఘా ఉంచాలి. వారు ఎవరితో స్నేహం చేస్తున్నారో, ఖాళీ సమయాల్లో ఎక్కడికి వెళ్తున్నారో గమనించాలి. అప్పుడప్పుడు అకస్మాత్తుగా కళాశాలకు వెళ్లి అధ్యాపకులతో మాట్లాడాలి. ముఖ్యంగా ఎస్ఎ?ససీ, ఇంటర్, డిగ్రీ వయసులో పిల్లల ప్రవర్తనపై అత్యంత శ్రద్ధ వహించాలి.

## అయ్యర్పల్లి పీపీసీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

– వరి కొనుగోళ్లు వేగవంతం చేయాలి: కలెక్టర్



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం లింగంపేట మండలం అయ్యర్పల్లి గ్రామంలోని ఐకేపీ పీపీసీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి, కొనుగోలు కేంద్రంలో వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం, తేమ శాతం పరీక్ష, గన్నీ బ్యాగుల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.
అనంతరం వరి సేకరణకు సంబంధించిన సివిల్ సప్లైస్, మార్కెటింగ్, ఐకేపీ, పీఏసీఎస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలి" అని అధికారులను ఆదేశించారు.
"కొనుగోలు చేసిన వెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం ప్రతి రోజు జరిగే కొనుగోళ్ల వివరాలను అదే రోజు ఓపీఎంఎస్ ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. నమోదులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు" అని హెచ్చరించారు.
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



### మళ్ళీ మొదలైన అదనపు

# తరుగు లొల్లి

రెంజల్, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి ):.
అమ్మ పోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది అన్నదాతల పరిస్థితి.అరుగాలం శ్రమించి పంట పండిస్తున్న రైతులకు ధాన్యం అమ్మడంలో సైతం ఇబ్బందులు తప్పడం లేదు.ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడంతో రైతులకు దళారుల బెడదా తప్పిన పలువురు మిల్లర్లు అదనపు తరుగు పేరుతో రైతులను దోచుకుంటూనే ఉన్నారు.రెంజల్ మండలంలోని పలువురు మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంను అదనపు తరుగు తీయడంతో రైతులు నష్టపోతున్న వైనంపై ప్రత్యేక కథనం.
రెంజల్ మండలంలోని పలువురు రైస్ మిల్లర్లు రైస్ మిలర్లకు తీసుకొచ్చినటువంటి ధాన్యంలో తరుగు పేరుతో తరుగు తీస్తున్నట్లు పలువురు రైతులు ఆరోపించారు. ఈ విషయంలో రైతులు సైతం రైస్ మిల్లర్ల తో వాగ్వాదం చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.
ఏది ఏమైనా ప్రస్తుతం మళ్లీ తరుగు పేరుతో రైస్ మిల్లులకు తరలించినటువంటి ధాన్యాంలో ధాన్యం బరువు తక్కువగా వచ్చిందని సాకుతో ధాన్యంలో తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు దృష్టి సారించి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ తరుగు విషయములో రైస్ మిల్లర్లు మరియు కొనుగోలు కేంద్రాల సిబ్బంది కుమ్మక్కయి సొమ్ము చేసుకుంటున్నారా అనే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.... ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు...

## కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

**– భగీరథుని కృషి స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**
కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23. (ప్రజాజ్యోతి)
జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం మహర్షి భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి భగీరథుడు తన పట్టుదల, అకుంఠిత దీక్షతో గంగానదిని భువికి తెచ్చి లోక కల్యాణం చేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆయన కృషి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు."భగీరథుని వలె మనమందరం సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేయాలి. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది భగీరథుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.
జల సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో భగీరథుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సగర పుత్రులకు ముక్తిని కలిగించడం కోసం తరతరాలుగా చేసిన తపస్సును కొనసాగించి విజయం సాధించిన భగీరథుని సంకల్పం అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఏసిఎల్బి మధు మోహన్. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చక్రధర్ , పవన్, సునీత, అశ్వక్, జీవన్,శాంతయ్య తదితరులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



## కోటాలపల్లిలో ఉపాధి హామీ పనులపై సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ ఆకస్మిక తనిఖీ



### -కూలీలకు మెరుగైన సౌకర్యాలు
### -నాణ్యతతో పనులుచేపట్టాలని ఆదేశాలు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్) అమలులో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న మట్టి పనులు, రోడ్ల మరమ్మత్తులు, కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, చెరువుల పునరుద్ధరణ వంటి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి వాటి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి సర్పంచ్‌కు పనుల వివరాలను తెలియజేశారు. పనుల నిర్వహణలో పాటిస్తున్న నిబంధనలు, కూలీల హాజరు నమోదు, వేతనాల చెల్లింపు విధానం వంటి అంశాలపై వివరాలు అందించారు. కూలీలకు తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, భద్రతా చర్యలు సమృద్ధిగా కల్పిస్తున్నారా అనే విషయాన్ని సర్పంచ్ ప్రత్యేకంగా పరిశీలించారు.

సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు, గ్రామ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని చెప్పారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రతి పని ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం ఉండాలని అధికారులకు కఠినంగా ఆదేశించారు. అలాగే కూలీలకు సమయానికి వేతనాలు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనుల వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ఉపాధి హామీ పథకం లబ్ధి చేకూరేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం గ్రామంలో చైతన్యం నింపుతూ, అభివృద్ధి పనులపై ప్రజల్లో నమ్మకం పెంచింది.

## స్పీడ్ బ్రేకర్లులేక ద్విచక్ర వాహన దంపతులకు గాయాలు



**సదాశివనగర్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పద్మాజి వాడి చౌరస్తాలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సమీపంలో ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు. వాటిని కొన్ని రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. అక్కడ స్పీడ్ బ్రేకర్ రోడ్డు పరిస్థితిని బట్టి ఆర్ అండ్ బి అధికారులు అమర్చారు. స్పీడ్ బ్రేకర్ తొలగించడం వల్ల ద్విచక్ర వాహనం గురువారం బొంపల్లి గ్రామ కి చెందిన దంపతులు డీసీఎం ను డికొట్టారు. స్పీడ్ బ్రేకర్లు గతంలో తొలగించిన వారిని గుర్తించి ఆర్ అండ్ బి అధికారులు పోలీసుల సహాయంతో తొలగించిన వారిని శిక్షించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాల నుండి కాపాడుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు. ఈరోజు జరిగిన సంఘటనకు స్పీడ్ బేకార్ లేకపోవడమే ఈ సంఘటన జరిగినట్టు స్థానికులు తదితరులు ఆరోపిస్తున్నారు.

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయకుంటే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

### ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం

**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 23ప్రజా జ్యోతి**

సోపూర్ లో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులకు ఆహ్వాన పత్రిక అందజేసిన సోపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు

గురువారం సోమేశ్వర్ గ్రామంలో జరిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ డివిజన్ ముఖ్యనాయకుల సమావేశం సందర్భంగా 27వ తారీకున జుక్కల్ మండలం లోని సోపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులకు కలిసి ఆహ్వాన పత్రికను రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట ప్రశాంత్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నర్సింలు గార్లకు సోపూర్ గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు ఆకాష్ శివ, సోమేశ్వర్ గ్రామంలోకలిసి అందజేశారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి బాన్సువాడ



డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నే చిన్న సాయిలు సోమేశ్వర్ గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బయ్యని కృష్ణ పోచారం గ్రామ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పరిమళ సాయిలు సంఘ సభ్యులు యాదు రావు గుండప్ప రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వరనుడు కరుణించక టార్పలిన్ లేక రైతులకు ఇబ్బందులు



**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**

బీర్కూరు మండల కేంద్రంలో రైతులు ఆరుగాలం పండించిన పంటకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించిన హమాలీల కొరత ఉండడంతో కాటాలు కాకపోవడం దానికి తోడు వరణుడు కరుణించక పోవడంతోటార్పర్ లీన్ కవర్లు మార్కెట్ కమిటీ వారు సరఫరా చేసిన కొంతమంది రైతులకు మాత్రమే లబ్ధి చేకూరుతుంది , సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన వడ్ల కుప్పల పైన వర్షం నుండి కాపాడుకోవడానికి టార్పాల్ ఇన్ కవర్లు అందజేయకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చినట్టే వచ్చి వర్షార్పణం కావడంతో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు

రైతులు టర్పలిన్ కవర్లు అందజేయాలని కోరుతున్నారు



## ఆరోగ్య కరమైన ఓటర్ల జాబితా తయారుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువత, ప్రజలు సహకరించాలి.

### వి విక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)

**బిచ్కుంద ప్రతినిధి. 23 ఏప్రిల్. ( ప్రజాజ్యోతి )**

(ఎస్సీ) అసెంబ్లీ నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి విక్టర్ గారి అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం విర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి ఎన్నికల కమిషన్ తీసుకువచ్చిన ా×= కు రాజకీయ పార్టీల ప్రతినిధులు, యువత, ప్రజలు సహకరించాలన్నారు. దీూా లు ఎవరివి అయితే మ్యాపింగ్ కాలేదో వారి పేర్ల వివరాలతో ప్రతి గ్రామంలో సర్వే చేయడం జరుగుతుంది గ్రామం లోని సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్తాం కావున ప్రతి ఒక్కరూ ా×= మ్యాపింగ్ చేయించుకోవాలని, రాజకీయ పార్టీలు కూడా చేయించాలని అన్నారు. మే మొదటి వారం లోపు ా×= పూర్తి చేయాలని నియోజక వర్గ తహశీల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తుకారాం, లక్ష్మణ్, తులసీరాం, అజయ్ తమ్మేవార్ మరియు నియోజక వర్గ తహశీల్దార్లు ఎం డి ముజీబ్, మహేందర్, లత, మారుతి, సాయి భుజంగరావు, వేణు గోపాల్, రంజిత్ కుమార్, రవి కాంత్, నాయబ్ తహశీల్దార్లు హేమలత, శివ రామకృష్ణ, గిర్దావర్ శంకర్, ఎన్నికల విభాగం అధికారులు రవి కుమార్, ప్రవీణ్, దశరథ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డికి ఘన వీడ్కోలు

## - ఏఎస్పీ సేవలు జిల్లా పోలీస్ శాఖకు ఆదర్శప్రాయం
## -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పదోన్నతిపై సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని ఆమెకు సాదరంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బి. చైతన్య రెడ్డి కామారెడ్డి సబ్‌డివిజన్‌లో పనిచేసిన కాలంలో విధి నిర్వహణలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా "కిడ్స్ విత్ ఖాకీ" మరియు "సేఫ్ కామారెడ్డి" వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పోలీస్ వ్యవస్థను ప్రజలకు, చిన్నారులకు మరింత చేరువ చేయడంలో ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. జిల్లాలో రోడ్డు సేఫ్టీ (రోడ్డు భద్రత)పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నేర నియంత్రణలో భాగంగా విస్తృతంగా సీసీ కెమెరాస్ ఏర్పాటు చేయించడంలో ఆమె పోషించిన పాత్ర ఎంతో కీలకమని ఎస్పీ ఈ సందర్భంగా గుర్తుచేశారు.గతంలో కురిసిన భారీ వర్షాల సమయంలో గురు రాఘవేంద్ర కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నప్పుడు, ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్న అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో బి. చైతన్య రెడ్డి ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, స్వయంగా జెసిబి ద్వారా వరద ఉధృతిలోకి వెళ్లి బాధితులను సురక్షితంగా రక్షించిన ఘటన ఆమెలోని అంకితభావాన్ని, సాహసాన్ని చాటిచెప్పాయని పేర్కొన్నారు.షీ టీమ్స్ ద్వారా మహిళా రక్షణకు పెద్దపీట వేయడమే కాకుండా, కేసుల దర్యాప్తులో అత్యంత నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆమె ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.సహచర అధికారుల అభినందనల మధ్య ఎంతో భావోద్వేగంగా జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ఆమెను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పదోన్నతిపై వెళ్తున్న ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె సేవలు సమాజానికి మరింత మేలు చేకూర్చాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరెంట్ కాటు... క్షణాల్లో ప్రాణం తీసింది

## కిష్టాపూర్‌లో విషాదం

**బీర్కూర్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 23**

బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్ విద్యుత్ మోటార్‌ను పరిశీలించే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సాధారణంగా మోటర్ చేసే పనిలో భాగంగా చేసిన ఈ చిన్న నిర్లక్ష్యం, అతని కుటుంబానికి పెద్ద విషాదాన్ని మిగిల్చింది.

సమాచారం అందుకున్న వెంటనే గ్రామస్తులు ఘటనాస్థలికి చేరుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహేష్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.స్థానికుల ప్రకారం, మోటార్‌లో లోపం ఉందని చెక్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. విద్యుత్ శాఖ అధికారులు, పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మహేష్ మృతితో గ్రామంలో ఒక విషాద వాతావరణం నెలకొంది. యువకుడి అకస్మాత్తు మరణం అందరినీ కలచివేసింది. గ్రామస్థులు అతని కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతున్నారు.



# చిన్న మల్లారెడ్డి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం


## డీఈవో ఎస్. రాజు హాజరు

**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) ఎస్. రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా డీఈవో ఎస్. రాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కేవలం పాఠశాలల్లోనే కాకుండా ఇంటి వాతావరణంలో కూడా విద్యార్థులకు సరైన మార్గదర్శకం లభిస్తేనే వారు మెరుగైన ఫలితాలు సాధించగలరని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై నిరంతరం దృష్టి పెట్టాలని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.అలాగే పాఠశాలల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరస్పరం సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థుల హాజరు, చదువుపై ఆసక్తి, ప్రవర్తన వంటి అంశాలపై తల్లిదండ్రులు సమయానుకూలంగా ఉపాధ్యాయులతో సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల భవిష్యత్తు బలపరచాలని ఆయన పేర్కొన్నారు.

సమావేశంలో భాగంగా తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను వ్యక్తపరిచారు. పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, బోధనా విధానాలపై ఉపాధ్యాయులు వివరాలు అందించారు. విద్యార్థుల విద్యా పురోగతిని వ్యక్తిగతంగా వివరించి, మెరుగుదలకు అవసరమైన సూచనలు కూడా చేశారు.

హెడ్ మాస్టర్ సాయి రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించేలా పాఠశాల తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమావేశం ద్వారా తల్లిదండ్రుల్లో విద్యాపట్ల మరింత అవగాహన పెరిగి, పాఠశాల–తల్లిదండ్రుల అనుసంధానం బలపడిందని నిర్వాహకులు తెలిపారు.




# ఎదురెదురుగా ఆటో బైక్ డీ....ఇద్దరికీ గాయాలు

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్23(ప్రజాజ్యోతి);

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఆటో,బైకు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వాడి గ్రామం నుంచి ఆదర్శ పాఠశాల వైపు వెళ్తున్న ఆటో.. అటువైపు నుంచి వస్తున్న స్కూటీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్నసమీర్,ఇర్ఫాన్ లు తీవ్రంగా గాయాలపాలైనట్లు స్థానికులు తెలిపారు.క్షతగాత్రులను 108 వాహనంలో మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిచి చికిత్స అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

# ఇతర రాష్ట్రాల సన్నం వడ్లు తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా పటిష్ట చర్యలు.

## కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్



**బిచ్కుంద ప్రతినిధి 23 ఏప్రిల్ (ప్రజాజ్యోతి )**

యాసంగి వరి పంట సన్నం వడ్లు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా పటిష్ట మైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిందని అదనపు కలెక్టర్ వి విక్టర్ గారు అన్నారు.సలాబత్పూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను గురువారం తనిఖీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సిబ్బందికి మౌలిక వసతులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గారి వెంట తహసీల్దార్ ముజీబ్, ఎన్ఫోర్స్మెంట్ నాయబ్ తహశీల్దార్ కాలిద్, జూనియర్ సహాయకులు రవి, చెక్ పోస్ట్ సిబ్బంది ఏఇవో సరోజ , గ్రామపాలన అధికారి గోపాల్ , కానిస్టేబుల్ హన్మండ్లు ఉన్నారు.

# కారు-బైక్ ఢీ.....ఒకరికి తీవ్ర గాయాలు



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్23(ప్రజాజ్యోతి);**

కారు, బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ గేటు సమీపంలో గురువారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బేజ్జంచెరువు తండాకు చెందిన మాలావత్ పత్యా తన ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డి నుండి బేజ్జం చెరువు తండాకు వస్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి ఎల్లారెడ్డి వైపు వెళ్తున్న కారు జాతీయ రహదారిపై రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి.ఈ ఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న మాలావత్ పత్యాకు తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు.దీంతో చికిత్స నిమిత్తం నిజామాబాదు లోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

# యువికా యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన చిన్న మల్లారెడ్డి విద్యార్థిని

## – కలెక్టర్ అభినందనలు



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**
ఇస్రో నిర్వహిస్తున్న యువికా ( యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం) కార్యక్రమానికి ఎంపికైన చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని రావుల నిహారికను జిల్లా కలెక్టర్ అసిన్ సాంగ్వాన్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఆమెతో పాటు గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్‌ను కూడా ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఇంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తి పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు.దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో భాగంగా సైన్సులో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేయగా, చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన నిహారిక ఎంపిక కావడం విశేషం. యువికా కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులకు ఇస్రో శిక్షణ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది. ఇందులో అంతరిక్ష విజ్ఞానం, ఉపగ్రహాల నిర్మాణం, రాకెట్ల పని విధానం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం వంటి అంశాలపై ప్రాయోగిక మరియు సైద్ధాంతిక శిక్షణ ఇస్తారు. అలాగే ప్రయోగశాల సందర్శనలు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వివిధ శాస్త్రీయ కార్యకలాపాలు కూడా నిర్వహిస్తారు.ఈ సంవత్సరం యువికా కార్యక్రమానికి ఎంపికలో విద్యార్థుల ప్రతిభ, విద్యార్హతలు, సైన్స్‌పై ఆసక్తి, ఆన్‌లైన్ పరీక్షల్లో సాధించిన మార్కులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి, మెరిట్ ఆధారంగా ఎంపిక చేశారు.కలెక్టర్ ఆశీన్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఇలాంటి అవకాశాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. నిహారిక భవిష్యత్తులో శాస్త్రవేత్తగా లేదా ఇంజనీర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ద రామిరెడ్డి, గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. నిహారిక సాధించిన ఈ ఘనతతో గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెరిగి, మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపసర్పంచ్ సొంత నిధులతో నూతన బోరు మోటర్ బిగింపు

## లింగాయపల్లి 5వ వార్డుకు ఊరటనిచ్చిన చర్య



కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామంలోని ఐదో వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన బోరు ఏర్పాటు చేయడంతో పాటు, ఉపసర్పంచ్ శిరీష భూపతి తన సొంత నిధులతో బోరు మోటర్‌ను బిగింపజేసి ప్రజలకు నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కొత్త బోరు మరియు మోటర్ ఏర్పాటు వల్ల ఐదో వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తీరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఉపసర్పంచ్ శిరీష భూపతి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణ పరిష్కారం కోసం సొంత నిధులతో మోటర్ ఏర్పాటు చేయించానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తాము ఎప్పటికప్పుడు ముందుండి పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామ పాలకవర్గ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. బోరు ఏర్పాటు మరియు మోటర్ బిగింపు ద్వారా తాగునీటి సమస్య పరిష్కారమవుతుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**కామారెడ్డి రూరల్ 23 ఏప్రిల్ ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కమ్మరి రాజు కుటుంబాన్ని కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని కలిసి వారి దుఃఖంలో భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల కుటుంబాలు ఎల్లప్పుడూ తమకు దగ్గరగా ఉంటాయని, ఏ కష్టసమయంలోనైనా వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆపన్న హస్తం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని సూచించారు.
గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో ఏ కుటుంబానికి ఇబ్బంది వచ్చినా గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు కూడా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో సామాజిక ఐక్యత ఎంతో ముఖ్యమని, ఇలాంటి కష్టకాలాల్లో ఒకరికి ఒకరు తోడుగా నిలవడం ద్వారా సమాజంలో సానుభూతి, మానవత్వం పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమం హృదయానికి హత్తుకునే విధంగా సాగి, కుటుంబానికి మానసిక బలం చేకూర్చింది.



# ప్రోస్టేట్ ఆరోగ్యం పై అవగాహన శిబిరం

## -- ముందస్తు పరీక్షలతో సమస్యలకు చెక్



**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)**
ప్రోస్టేట్ మూత్రాశయంలో రాళ్ళ ఆరోగ్యంపై యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ వైద్యులు ఏం గోపీచంద్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూపురుషుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో ప్రోస్టేట్ మూత్రాశయంలో రాళ్ళ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యశోద ఓపి బ్రాంచ్ లోనిర్వహించారు . ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు మాట్లాడుతూ ప్రోస్టేట్ గ్రంధి సమస్యలు ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. ప్రోస్టేట్ గ్రంధి పెరగడం ( బి పి హెచ్ ) వల్ల మూత్ర విసర్జనలో ఇబ్బందులు, తరచుగా మూత్రం పోవాల్సిన పరిస్థితులు, మూత్రం పూర్తిగా ఖాళీ కాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే మందులతోనే చికిత్స సాధ్యమని, ఆలస్యమైతే శస్త్రచికిత్స అవసరం కావచ్చని సూచించారు.
ఆధునిక వైద్య సాంకేతికతల ద్వారా ప్రోస్టేట్ సమస్యలను సులభంగా నిర్ధారించి చికిత్స చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా ఆర్ ఐ ఆర్ ఎస్, లేజర్ చికిత్స వంటి పద్ధతులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేసవిలో ప్రతి ఒక్కరు మూడు నుంచి నాలుగు లీటర్ల వరకు నీటిని తీసుకోవాలన్నారు. ప్రతి వంద మందిలో ఐదుగురికి మూత్రాశయంలో రాళ్లు ఉంటాయన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఇవ్వడంతో పాటు, నియమిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. పురుషులు 50 ఏళ్లు దాటిన తర్వాత తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచించారు.

# పేదింటి అమ్మాయికి పుస్తె మట్టెల వితరణ

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 23**
బీబీపేట మండలం లోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొమ్ము బాబాయి – చెంద్రయ్య ల కూతురు కొమ్ము కరుణ వివాహానికి సిరిగద స్వామి సేవా దృక్పథంతో పుస్తె మట్టలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామగాళ్ళ నాగరాజు మాట్లాడుతూ సిరిగాధ స్వామి లాంటి మంచి మనసున్న మనిషి నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయంచేయడం మరియు ఆడపిల్లలకు తన వంతు సహాయంగా పుస్తె మట్టెల ను అందజేయడం ఎంతో అభినందనీయమని తెలియ చేశారు. ఆయన చేసే సేవకు గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మంచి మనసున్న మనుషులు ఉండడం మా గ్రామానికి ఎంతో గర్వకారణం అని కొనియాడారు. ఆయన చేసే సేవకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలా నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని పొగిడారు. కొమ్ము కరుణ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కరుణ పెళ్లికి పుస్తె మట్టెలు ఇచ్చిన సిరిగాధ స్వామికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామగళ్ళ నాగరాజు, ఉప సర్పంచ్ లక్ష్మి వివిధ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అమ్మాయి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జాతీయ సేపక్ తక్రా పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థిని ఎంపిక

**రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా అబ్దుల్ అలియా ఎంపిక... గ్రామంలో ఆనందం**

గాంధారి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబ్దుల్ అలియా జాతీయ స్థాయి సేపక్ తక్రా పోటీలకు ఎంపికై ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చింది. చిన్న వయస్సులోనే క్రీడపై ఆసక్తి పెంచుకుని, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల ఆవరణలో క్రమశిక్షణతో సాధన చేస్తూ తన ప్రతిభను మెరుగుపరుచుకుంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన ఎస్.జీ.ఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ నెల 24 నుంచి 28 వరకు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్‌లో జరగనున్న జాతీయ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు రంగారావు వెల్లడించారు. అబ్దుల్ అలియా సాధించిన



ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాల్ రాజు, ఉప సర్పంచ్ సంజీవ్ రెడ్డి, గ్రామస్తులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ విద్యార్థిని మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశాలు

### పేదల కలల ఇళ్లు సాకారం
### మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి
### సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగా నిర్మించిన ఇళ్లకు పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా గృహప్రవేశాలు చేశారు. సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేద కుటుంబాల కలలు ఈ పథకం ద్వారా నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి సురక్షితమైన గృహాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు గౌరవప్రదమైన జీవన విధానాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు.
గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ, పనులను నాణ్యతతో పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటికాడ ప్రవీణ్, పిఏసి ఎస్ వైస్ చైర్మన్ బి. శంకర్ గౌడ్, నాయకులు శంకర్ గౌడ్, కుమార్ గౌడ్, లింబాద్రి, చిట్టాపురం గంగాధర్, కొలిమి భీమ్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ ఆర్. నర్సింలు, వార్డు సభ్యులు ఆర్. స్వామి, వి. శ్రీనివాస్, రాజేష్ రెడ్డి, అనూష, కిషోర్ గౌడ్, నరేష్ రెడ్డి, టంటం శ్యామ్, టంటం బాబా బ్రహ్మచారి తదితరులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.
అలాగే గ్రామంలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులు---రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, కాలువల నిర్మాణం---వేగవంతం చేయాలని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, లబ్ధిదారులు, గ్రామ పంచాయతీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గృహప్రవేశ కార్యక్రమం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపగా, పేదల జీవితాల్లో కొత్త ఆశలను నూరిపోసింది.

## 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' ప్రారంభం

**గాంధారి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)**
దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన కార్యక్రమంలో భాగంగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానం ఈ నెల 26 నుంచి ప్రారంభం కానుందని గాంధారి తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ విధానం ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటగా ఇంటి యజమాని పేరు, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ కావాలి. అనంతరం జిల్లా, పిన్ కోడ్, గ్రామం లేదా పట్టణం వివరాలు సమర్పించి, మ్యాప్ సహాయంతో ఇంటి ఖచ్చితమైన స్థానం గుర్తించాలి. పోర్టల్‌లో అడిగిన ప్రశ్నలకు సరైన సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని వివరాలు నమోదు చేసిన అనంతరం 'ఫైనల్ సబ్మిట్' బటన్‌పై క్లిక్ చేస్తే 'హెచ్ ' అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సి ఐడి జనరేట్ అవుతుందని వివరించారు. ఈ ఐడీని తప్పనిసరిగా భద్రపరచుకోవాలని, జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడీని చూపిస్తే సరిపోతుందని చెప్పారు. ప్రజలు బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ రేణుక చౌహాన్ పిలుపునిచ్చారు.



## డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23. (ప్రజాజ్యోతి)**
గురువారం కలెక్టర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపి బాబు ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ పాల్గొనడం జరిగింది.

## పాముకాటుతో మహిళ మృతి



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ధివిటి శ్రావంతి భర్త స్వామి,(25) కులం ముదిరాజ్, వృత్తి బీడీలు చుట్టడం, నివాసం దుబ్బాక మండలం, ధర్మాజీపేట గ్రామం తన ఫిర్యాదులో తన తల్లిదండ్రులకు తనతో కలిపి ముగ్గురు కుమార్తెలు జన్మించారని, వారిలో తాను చివరి కుమార్తెనని తెలిపారు. తన తల్లిదండ్రులు తన వివాహం జరిపించి, తనను ధర్మాజీపేట గ్రామానికి కోడలిగా పంపించారని పేర్కొన్నారు. సుమారు ఒక సంవత్సరం క్రితం, అనారోగ్యం కారణంగా తన తండ్రి మరణించారని తెలిపారు. అప్పటి నుండి తన తల్లి అయిన రామోల్ల కళావతి భర్త లక్ష్మయ్య, (56) కులం ముదిరాజ్, వృత్తి వ్యవసాయం, నివాసం ఫరీద్‌పేట గ్రామం ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నారని తెలిపారు తేదీ 21.04.2026న, ఆసుపత్రిలో వైద్యుని ద్వారా చికిత్స పొందేందుకు తన తల్లి గ్రామం ఫరీద్‌పేట గ్రామానికి వచ్చారని తెలిపారు. తేదీ 22.04.2026న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో, తాను మరియు తన తల్లి కళావతి కలిసి రాత్రి భోజనం చేసి నిద్రించామని తెలిపారు. తేదీ 23.04.2026 న తెల్లవారుజామున సుమారు 4:50 గంటల సమయంలో, తన తల్లి కళావతి తనను నిద్రలేపి, తన ఎడమ చేతి చిటికెన వేలుకు ఏదో తెలియని విషపు పురుగు (పాము) కరిచిందని, దానివల్ల రక్తం కారుతోందని చెప్పారని తెలిపారు. వెంటనే తాను నిద్రలేచి, ఈ విషయాన్ని ఇరుగుపొరుగు వారికి తెలియజేశానని దాంతో వారు తమ ఇంటికి వచ్చి '108' అంబులెన్స్‌కు ఫోన్ చేశారని తెలిపారు. '108' అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే, తన తల్లిని అంబులెన్స్‌లోకి ఎక్కించి, ఉదయం సుమారు 7:43 గంటల సమయానికి కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అక్కడ వైద్యులు తన తల్లిని పరీక్షించి, ఆమె అప్పటికే మరణించి ఉన్నారని నిర్ధారించారని తెలిపారు. అంతేకాకుండా, తెలియని పాము కాటు కారణంగానే తన తల్లి మరణించారని ఫిర్యాదుదారు ధృవీకరించారు.

## బోధన్ లో లారీ అదుపుతప్పి కారు బైకు ఢీకొంది...



**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 23..**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఆచనపల్లి ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది లారీ బ్రేకులు ఫెయిల్ అయి బైకు కారుకు ఢీకొంది ఒకరికి తీవ్ర గాయాలు ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ౧ం. 05.బష. 8595 సిమెంటు లారీ బ్రేకులు సరిగా పనిచేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ముందు కారును ఢీ కొట్టిన లారీ అనంతరం ద్విచక్ర వాహనాన్ని కూడా ఢీకొట్టింది ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారునికి స్వల్ప గాయాలు కాగా కారు మరియు బైకు నష్టం జరిగింది ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లారీని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్హెచ్ఓ వెంకటనారాయణ తెలిపారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**--ఎండలు ఎక్కువగా ఉన్నందున బయట తిరగవద్దు అని సర్పంచ్ సూచన**
**--టీవీ సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రీడామైదానంలో ఉదయం సాయంత్రం సమయం కేటాయించాలి**



**సదాశివనగర్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం ధర్మరావుపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 2025--2026 విద్యా సంవత్సరానికి ఆఖరి రోజు సందర్భంగా తల్లిదండ్రుల మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లిదండ్రులకు అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఉమర్. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, ప్రవర్తన తదితర అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి విద్యార్థి యొక్క అభివృద్ధి కోసం పాఠశాల--తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని తెలిపారు.
ఈ సందర్భంగా సర్పంచ్ ఉమర్. మాట్లాడుతూ గ్రామంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమ్మర్ హాలిడేస్ ఉన్నందున సెల్ ఫోన్లకు టీవీలకు అంకితం కాకుండా విలువైన స్టోరీ బుక్స్ లాంటివి చదవాలన్నారు ఎండలు ఎక్కువగా ఉన్నందున బయట సైకిల్ లా పైన తిరగకుండా ఉదయం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఉన్న క్రీడా మైదానంలో క్రీడల పట్ల మక్కువ చూపాలని అన్నారు. ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని కొనియాడారు.
పేరెంట్స్ మీటింగ్‌లో భాగంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి బలహీనతలను గుర్తించి మెరుగుపరచడానికి తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, పాఠశాల--తల్లిదండ్రుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచింది.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహణ

**--1000 కి 988 మార్కులు సాధించిన సాహితి**
**--194 మోడల్ కాలేజీలో బైపిసి విభాగంలో తెలంగాణలో మొదటి స్థానం**
**--సాహితిని అభినందించిన తల్లిదండ్రులు--ఉపాధ్యాయ బృందం**



**సదాశివనగర్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్య సంవత్సరం ప్రిన్సిపల్ రాజారెడ్డి. అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు.
ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2025-26 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో పాఠశాల సాధించిన ప్రగతిని గురించి వివరించడం జరిగింది. మన పాఠశాల నుంచి 1000/988 మార్కులు సాధించి మన కళాశాల విద్యార్థిని 194 మోడల్ స్కూల్ ల లో బైపీసీ విభాగంలో తెలంగాణలో ప్రథమ స్థానంలో నిలిచిన సాహితీని అభినందించడం మన పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు సాధించిందని అన్నారు. అలాగే ప్రతి తరగతిలో ప్రతి సెక్షన్లో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ వేసవి సెలవులలో విద్యార్థులు పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది ముఖ్యంగా పిల్లలు ఉదయం సాయంత్రం వేళల్లో నీడలో ఆడుకునేలా చూడాలని కోరడం జరిగింది ఎక్కువ సమయాన్ని తల్లిదండ్రులు విద్యార్థులతో ఆటలాడుతూ గడపాలని విద్యార్థులు విజయం సాధించినప్పుడు వాళ్లను అభినందించాలని తెలియజేయడం జరిగింది చెరువులు బావులు వంటి వాటి దగ్గరికి పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాం పల్చని కాటన్ దుస్తులు ధరించేలా చూడాలని తెలియజేశాం. పిల్లల్లో పఠనాశక్తిని పెంపొందించడానికి చిన్న చిన్న కథల పుస్తకా లలో ఉన్న కథలను చదివేలా చదివిన కథను మళ్లీ తల్లిదండ్రులకు వినిపించేలా చూడాలని కోరడం జరిగింది ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. డ్రాయింగ్ పెయింటింగ్ వంటివి నేర్చుకునేలా చూడాలని కోరడం జరిగింది ఇంటి ఖర్చులు కూలీలకు ఇచ్చే డబ్బులు ధాన్యం అమ్మకానికి సంబంధించిన లెక్కలు పిల్లలతో చేయించడం ద్వారా గణితం పట్ల ఆసక్తిని పెంపొందించచ్చని వార్తాపత్రికలు అడ్వర్టైజ్మెంట్ బోర్డులు వంటివి చదివించడం మరియు ప్రసార సాధనాల్లో వచ్చే వార్తలు వినే విధంగా ప్రోత్సహించాలి మరియు అందులో వచ్చిన వివిధ అంశాలపై పిల్లలతో చర్చించే విధంగా చూడాలని కోరడం జరిగింది పిల్లలతో చిన్నచిన్న పనులు చేయించాలని ముఖ్యంగా కూరగాయల కోయడం వంట వండడం టీ పెట్టడం వంటివి ఆడపిల్లలతో సమానంగా మగ పిల్లలు కూడా నేర్చుకోవాలని చూడాలని కోరడం జరిగింది సమావేశానికి హాజరైన తల్లిదండ్రులందరికీ స్నాక్స్ ఇవ్వడం తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా సహాయపడాలని ప్రిన్సిపాల్ సూచించారు. సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు లత,రజిత,సుమలత జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రగతి పత్రాలు

**ప్రజా జ్యోతి, బాల్కొండ:**

బాల్కొండ: 2025-26 విద్యా సంవత్సరం పూర్తి కావడంతో బాల్కొండలోని ఆయా పాఠశాలలలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు (ప్రోగ్రెస్ కార్డ్స్ )లను నేడు జరిగిన టీచర్స్ పేరెంట్స్ సమావేశంలో అందజేశారు. మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ లో ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ ల చేతుల మీదుగా విద్యార్థులకు పత్రాలను అందజేశారు మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల యొక్క ఆధ్వర్యంలో (పి టి ఎం) తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది ఇట్టి సమావేశంలో వేసవిలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇస్రోజీవాడిలో విషాదం

## ఆర్ఎంపీ డాక్టర్ ఓం ప్రకాష్ కన్నుమూత



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామం విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో గత మూడు దశాబ్దాలుగా నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆర్ఎంపీ డాక్టర్ ఓం ప్రకాష్ (50) గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటుగా నిలిచింది.
సమాచారం ప్రకారం, నెలరోజుల క్రితం ఓం ప్రకాష్‌కు గుండెపోటు రావడంతో వైద్యుల వద్ద చికిత్స పొందారు. అనంతరం ఆరోగ్యం కొంత మెరుగుపడినప్పటికీ, ఈ రోజు తెల్లవారుజామున ఒక్కసారిగా మళ్లీ గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ వార్త గ్రామంలో వ్యాపించగానే ప్రజలు దిగ్భ్రాంతికి గురై, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
డాక్టర్ ఓం ప్రకాష్ తన సేవాభావంతో గ్రామ ప్రజలకు ఎంతో ఆప్తుడిగా మారారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా---పగలు, రాత్రి తేడా లేకుండా---అవసరమైన వారికి తక్షణ వైద్యసేవలు అందించేవారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారికి ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో చికిత్స అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయాల్లో మొదటి స్పందనగా ఉండే ఆయన సేవలు గ్రామ ప్రజలకు పెద్ద బలంగా నిలిచాయి.
గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు ఆయన మృతిపై తీవ్ర దుఃఖం వ్యక్తం చేస్తూ, "ప్రజల ఆరోగ్యానికి అంకితమైన సేవకుడు ఇక లేరు" అని కంటతడి పెట్టారు. ఆయన చూపిన సేవా మార్గం మరువలేనిదని, గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఓం ప్రకాష్ వంటి సేవామూర్తి కోల్పోవడం ఇస్రోజీవాడి గ్రామానికి అపూర్వ నష్టమని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.డాక్టర్ ఓం ప్రకాష్ అంత్యక్రియలు ఈ రోజు గ్రామంలోనే నిర్వహించగా, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామమంతా విషాద వాతావరణంలో మునిగిపోయి, ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించింది.ప్రజల ప్రాణాలకు విలువనిస్తూ, సేవలను ధ్యేయంగా చేసుకున్న ఓం ప్రకాష్ మృతి గ్రామ ప్రజల గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసిందని గ్రామస్తులు భావోద్వేగంతో పేర్కొన్నారు.

# భారీగా అక్రమ పిడిఎస్ పట్టివేత

రామారెడ్డి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం గ్రామ శివారులో బుధవారం రాత్రి బులోరో వాహనంలో తరలిస్తున్న అక్రమ బియ్యాన్ని పోలీసుల తనిఖీలో భాగంగా పట్టుకోవడం జరిగిందని తదుపరి ఈ యొక్క వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారని తదుపరి గురువారం పంచనామా నిమిత్తం ఇన్ఫోసిమెంట్ డిటి తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ నుండి బొలెరో వాహనంలో అక్రమ పిడిఎఫ్ సుమారు 18 నుండి 20 కింటల వరకు పట్టుబడటం జరిగిందని ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ రామారెడ్డి లో కేసు నమోదు చేసి పట్టుబడిన బియ్యం సీజ్ చేయడం జరిగిందని,తదుపరి నివేదికను సంబంధిత అధికారులకు సమర్పించడం జరిగిందని తెలిపారు. అక్రమ పిడిఎస్ తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని ఇన్ఫోర్స్మెంట్ డిటి తిరుపతి తెలపడం జరిగింది.



## విద్యుత్ సమస్యలపై అధికారుల పరిశీలన





ప్రజాజ్యోతి, ఏర్గట్ల:
మండలంలోని బట్టాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దయానంద్ ఇటీవల జిల్లా కలెక్టర్ రేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తన గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా గురువారం జిల్లా డీఈ టెక్నికల్ అధికారి రమేష్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామ సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ ట్రాన్స్కో ఏ ఈ సురేష్ తో కలిసి ఆయన గ్రామంలో ఇందిరమ్మ కాలనిలో హై టెన్షన్ విద్యుత్ తీగలతో పాటు గ్రామం లో ఎక్కడెక్కడ విద్యుత్ సమస్యలు ఉన్నాయో, ఎక్కడెక్కడ విద్యుత్ స్థంబాలు అవసరం ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి చూశారు. దీనితోపాటు ఇంతకుముందు రెండు నెలల క్రితం గ్రామం నుండి స్మశాన వాటిక వరకు ఎస్టిమేషన్ వేసిన ప్రకారం సింగిల్ పేజ్ విద్యుత్ తీగలు మరియు స్తంభాలను మంజూరు చేసినట్లు డి ఈ టెక్నికల్ తెలిపారు. అంతేకాకుండా రూపాయాలు 9,300 కడితే రైతులకు ఒకరికైనా సరే 25 కేవీ ల ట్రాన్స్ఫార్మర్ మంజూరు అవుతుందని, గ్రామంలో ఇండ్లలకు ఒక కిలోమీటర్ వరకు ప్రభుత్వం ఉచితంగా స్తంభాలు, విద్యుత్ కనెక్షన్ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్, ఉపసర్పంచ్ మూడ్ దయానంద్, ట్రాన్స్కో ఏ ఈ సురేష్, లైన్మెన్ సర్వేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,తదితరులు, ఆయన వెంట ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలలో అలరించిన సంబరాలు

### హాజరైన బాల్కొండ మండల సర్పంచ్లు, ఉపసర్పంచ్

ప్రజా జ్యోతి,బాల్కొండ :
బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచులు, ఉపసర్పంచ్ హాజరై మాట్లాడారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు మంచి విద్యను అందిస్తున్నారని, ఇక్కడ చదివిన విద్యార్థిని విద్యార్థులు వివిధ ఉద్యోగాలలో స్థిరపడ్డారని కొనియాడారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలను సాధిస్తుందని, 25 - 26 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పోటీలతో పాల్గొని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి బహుమతులు కైవసం చేసుకోవడం గర్వకారణమని ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెమెంటోలతో ప్రశంసించారు. తదుపరి విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలను ఇటు విద్యార్థులను అటు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.అనంతరం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి




విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్, మాజీ ఎంపీటీసీ మరియు అడ్వకేట్ సేర్యాల జగన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, కిసాన్ నగర్ సర్పంచ్ రామరాజు, శ్రీరాంపూర్ సర్పంచ్, బాల్కొండ గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్, సుదర్శన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ మండలంలో రెండవ విడత జన గణన శిక్షణ ప్రారంభం

ప్రజా జ్యోతి, బాల్కొండ

పదహారేళ్ల తర్వాత మళ్లీ చేపట్టనున్న జనగణనకు ఎన్యుమేరేటర్స్ మరియు సూపర్వైజర్లకు రెండవ విడత శిక్షణ ఈరోజు నుంచి మూడు రోజులపాటు కొనసాగుతుందని, సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు జనగణన కీలకమనిఅందులో భాగంగా కేంద్ర హోంశాఖ ఇప్పటికే నియమ నిబంధనలు రూపొందించింది. జనగణనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మేరకు సంబంధిత అధికారులకు ఇప్పటికే మొదటి విడత శిక్షణ పూర్తి రెండో విడత శిక్షణ పూర్తి కానున్న తరుణంలో తదుపరి కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని మే 11 నుంచి క్షేత్రస్థాయి సమాచార సేకరణ చేయనున్నారని అన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ చార్జ్ ఆఫీసర్ మండల విద్యాశాఖగారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ మే11 నుంచి క్షేత్రస్థాయి సమాచార సేకరణ
జనగణన-2027 ప్రక్రియలో మే 11నుంచి తొలిదశ ప్రారంభం కానుంది.జూన్ 9వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో సర్వేబాట పట్టనున్నారనీ. ఆయా గ్రామాల లో ఎన్ని గృహాలు ఉన్నాయో గుర్తించి, ప్రాంతాలవారీగా చిత్రపటాలను రూపొందించాలని ఈ దశలో కుటుంబ పెద్దకు ఐడీ నీ కూడా క్రియేట్ చేయాలని ఈ ఐడీ కింద కుటుంబ జీవన స్థితిగతులను గుర్తించడం జరుగుతుందని 2027 ఫిబ్రవరిలో రెండో దశలో జనగణన సర్వే చేపడతారు. ఈ రెండో దశలో మాత్రమే కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలను నమోదుచేస్తారు. తొలి దశలో నివాస గృహం ఏ రకమైంది.వాహనాలు,ఆహారపు అలవాట్లతోపాటు 33 రకాల ప్రశ్నలు ఉండనున్నాయి.ఈ సర్వేలో శాటిలైట్ అనుసంధానంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. ఎక్కడా పెన్నూ, పేపర్ వాడకుండా పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే సేకరణ కొనసాగుతుందని సెల్ఫోన్లో డౌన్లోడ్ చేసుకున్న యాప్లో ఈ సమాచారం నిక్షిప్తం చేయాలని ఆయన ఎన్ని మీటర్లకు సూపర్వైజర్లకు సూచించారు కార్యక్రమానికి ఫీల్డ్ ట్రైనర్స్ గా నరేందర్ మరియు రాజు వ్యవహరించారు.



## ఇసుక టిప్పర్లను అడ్డగించి, డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తుల అరెస్ట్....



ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్ 23..
నిజామాబాద్ జిల్ల బోధన్ పట్టణ పరిధిలోని బాబా గార్డెన్ సమీపంలో ఇసుక టిప్పర్లను అడ్డగించి, డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేయయం జరిగింది . వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నాము.
నిందితులు వసీం ఖురేషీ, సయ్యద్ ఓవేస్, షేక్ అర్బజ్ మరియు షేక్ అల్మాస్ అనే నలుగురు వ్యక్తులు
?ఈ నెల 22వ తేదీ సాయంత్రం సుమారు 04:30 గంటల సమయంలో, నిందితులు రెండు ఆటోలలో (టూ16ఖణ 0417 మరియు ు+16ు1362) బాబా గార్డెన్ వద్ద బైపాస్ రోడ్డు నుండి వస్తున్న ఇసుక టిప్పర్ (ు+17ు1314)ను వెంబడించి, అడ్డగించారు. డ్రైవర్ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, నిందితులు రాళ్లతో టిప్పర్ అద్దాలను పగులగొట్టి, డ్రైవర్‌ను కొట్టి గాయపరిచారు.
?అదే సమయంలో వెనుక నుండి వచ్చిన మరో టిప్పర్ (టూ08ఖణ7179) డ్రైవర్ ఈ దాడిని తన ఫోన్‌లో వీడియో తీస్తుండగా, నిందితులు అతనిపై కూడా దాడి చేసి, ఫోన్‌ను లాక్కొని పగులగొట్టారు.
?బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి ?టూ16ఖణ 0417 (బజాజ్ ఆటో),?ు+16ు1362 (బజాజ్ ఆటో) స్వాధీనం చేసుకున్నాము. వారిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ?శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, చట్టవిరుద్ధమైన వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ హెచ్చరిస్తున్నాము.
మరియు రెండు ఆటోలు సాధించేసుకున్నారు

## ఇసుక వేలం పూర్తి

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:
ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అక్రమ ఇసుక నిల్వ మండల తహసిల్దార్ సమక్షంలో వేలం వేయడం జరిగింది.తేదీ. 15-4-2026 రోజున దోమచంద గ్రామంలో అక్రమంగా నిలువచేసిన, సీజ్ చేసిన 200 ట్రాకర్ ట్రిప్పుల ఇసుకను ఈరోజు అనగా 23-4--2026 రోజున ఇసుక ఉన్న ప్రదేశంలో బహిరంగ వేలం వేయడం జరిగినది. ఇట్టి వేలంలో ఏర్గట్ల గ్రామానికి చెందిన కల్లెడ సతీష్ తండ్రి సదానందం ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు రూపాయలు 2720/చొప్పున అత్యధికంగా వేలం పాడి ఇసుకను పొందారు. మొత్తము 200 ట్రాక్టర్ ట్రిప్పులకు గాను రూపాయలు 5,44,000/- ప్రభుత్వానికి చెల్లించడం జరిగిందని,ఈ వేలం ద్వారా పొందిన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించుకొనుటకు ప్రభుత్వం వారి నుండి అనుమతి ఇవ్వబడుతుందని మండల తహసిల్దార్ జె మల్లయ్య తెలిపారు.

